మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 19 జనవరి 2025 పేజీలు 8

# పాఠశాలకు గైర్హాజరైన ఇద్దరి
# ఉపాధ్యాయులకు మెమోలు జారీ

- ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెంచేలా ఉపాధ్యాయులు విధులు నిర్వర్తించాలి
- కేజీబీవీల నిర్వహణ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి
- డీఈఓ రమేష్ కుమార్






**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని ఎండబెట్ల ప్రాథమికున్నత పాఠశాలకు అనధికారికంగా గైర్హాజరైన ఇద్దరి ఉపాధ్యాయులకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ మెమోలు జారీ చేశారు. శనివారం సంక్రాంతి సెలవుల అనంతరం శనివారం పునః ప్రారంభమైన తొలిరోజు నాగర్ కర్నూల్ మండలంలోని ఎండబెట్ల ప్రాథమికోన్నత పాఠశాలను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విధులకు అనధికారికంగా గైర్హాజరైన ఇద్దరూ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల విద్యాధికారికి సమాచారం లేకుండా ఉపాధ్యాయులు పాఠశాలలో సెలవు పెట్టకుండా గైర్హాజరు అయినందుకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డికి ఫోన్ ద్వారా ఆదేశించారు. సంబంధిత ఉపాధ్యాయులు ఇద్దరు సోమవారం డీఈఓ కార్యాలయానికి వచ్చి లిఖిత పూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఉపాధ్యాయులు పాఠశాలల విధులకు ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెట్టకుండా అనధికారికంగా గైరాహారయితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చెయ్యాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి పాఠశాలలను బలోపేతం చేయడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను సైతం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని, అదే స్థాయిలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో నమ్మకం పెంచేలా తమ విధులు నిర్వర్తించాలని, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లాలో ఎక్కడైనా అనధికారికంగా గైర్హాజరైతే ఉపేక్షించేదే లేదని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యా ప్రగతికి బాటలు వేసేలా ఉపాధ్యాయులు తమ విధులను నిర్వర్తించాలని డీఈవో ఈ సందర్భంగా సూచించారు. పాఠశాల రిజిస్టర్ లను విద్యార్థుల హాజరు, విద్యార్థుల సామర్థ్యాలను డిఇఓ పరిశీలించారు. అనంతరం తాడూరు కేజీబీవీ ని డీఈవో ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు తొలిరోజు విద్యార్థులు కేవలం 11 మంది హాజరవ్వడం డీఈఓ అసంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులందరికీ ఫోన్ ద్వారా

మిగతా 2లో

# పాలమూరును అద్భుతంగా అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రానున్న రోజుల్లో కనీవినీ ఎరుగని రీతిలో పాలమూరును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ 21వ వార్డు, బికెరెడ్డి కాలనీలో 88.90 లక్షలతో నిర్మించిన సిసి రోడ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, కార్పోరేషన్‌గా అప్ గ్రేడ్ అయిందని మహబూబ్‌నగర్ అభివృద్ధి కి 250 కోట్ల రూపాయలు కావాలని ముఖ్యమంత్రి ని కోరడం జరిగిందని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ కార్పోరేషన్‌గా మారితే

మిగతా 2లో



# మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి రంగం సిద్ధం

- ఈనెల 21న మంత్రి దామోదర చేతుల మీదుగా ఓపెనింగ్
- 150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు సైతం ప్రారంభం
- కాన్పులు ప్రభుత్వాసుపత్రిలోనే నిర్వహించాలి
- ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి





**మక్తల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డయాలసిస్ సెంటర్ సమస్యకు రెండు రోజుల్లో ఫుల్ స్టాప్ పడనుంది. మక్తల్ పట్టణంలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించేందుకు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈనెల 21న మంగళవారం రానున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. దీంతోపాటు నూతనంగా చేపట్టనున్న 150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను సైతం ప్రారంభిస్తారని అన్నారు. శనివారం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే.. పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు , సిబ్బంది సంఖ్య ఎక్కువగా ఉన్నా డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాల్లో పనిచేస్తూ మక్తల్ నుంచి జీతం తీసుకోవడం సరికాదని

మిగతా 2లో

# ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలు

- పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు
- అభిమానుల శుభాకాంక్షల వెల్లువ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు, వివిధ వ్యాపార సంఘ నాయకులు, కుల సంఘ నాయకులు, ఆయన శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు, అంతకుముందు భారీ సంఖ్యలో అభిమానులు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి స్వాగతం పలుకుతూ భారీ గజమాల, శాలువలతో సత్కరించారు, అనంతరం ప్రధాన కూడలి గుండా భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు, అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లయన్స్ క్లబ్, డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు, దాదాపు 80 మంది వరకు ఈ శిబిరంలో రక్తదానం చేశారు, అదేవిధంగా పట్టణంలోని వివిధ ప్రైవేటు ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు, రైతుల కోసం మంజూరైన ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు, అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, గజమాలతో స్వాగతం పలికారు, చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ పండిత్ రావు శాలువాతో ఘనంగా సత్కరించి ఖడ్గాన్ని బహూకరించారు, మార్కెట్ యార్డు ఆవరణలో ఎమ్మెల్యే మొక్కను నాటి నీరు పోశారు, మార్కెట్ యార్డ్‌కు వచ్చిన





మిగతా 2లో

## ఉపాధ్యాయులకు మెమోలు జారీ

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందించి, పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు వెంటనే హాజరయ్యేలా చూడాలని ప్రత్యేక అధికారిని ఆదేశించారు. కేజీబీవీలో డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా అని తనిఖీ చేశారు.

## పాలమూరును అద్భుతంగా అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నిధులు కూడా అధికంగా వస్తాయని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. పట్టణాభివృద్ధి శాఖ అధికారులను కూడా కలిసి పట్టణ అభివృద్ధికి అధిక సంఖ్యలో నిధులు తెస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ్యూల్ దాసరి, ప్రవీణ్ కుమార్ మరియు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఎంఇ బస్వరాజు, డిఇ నర్సింహా, ఎఇ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. సిబ్బంది మక్తల్ లోనే విధులు నిర్వహించాలని తేల్చి చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాన్పులు ప్రభుత్వాసుపత్రిలోనే చేపట్టాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు ఎట్టి పరిస్థితుల్లోనూ రిఫర్ చేయరాదని అన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం ఎందుకు తగ్గిందని నిలదీశారు. సిబ్బంది పెరిగినా కాన్పులు తగ్గడం సరికాదని, వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని సూచించారు . మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి సౌకర్యాలు అన్నీ సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, ఎలాంటి అవసరం వచ్చినా తనను నేరుగా సంప్రదించాలని సూచించారు. మక్తల్ ఆస్పత్రి అభివృద్ధి కోసం తాను నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో ఉన్నానని తెలియజేశారు. అనంతరం అధికారులతో కలిసి 150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, సూపరిండెంట్ మల్లికార్జున్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు ,నేతలు లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, ఏ రవికుమార్, లక్ష్మణ్, నాగరాజు, కావలి రాజేందర్, ఓబులేష్, వెంకట రాములు, శంషుద్దీన్, శాలం, వైద్య సిబ్బంది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ : జిల్లా మైనార్టీ అధికారి రషీద్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ మైనారిటీ సంక్షేమ స్టడీ సర్కిల్ ఆద్వర్యంలో గ్రూప్స్-%×,××,×××,×ు%, ఆర్ఆర్బి, ఎస్ఎస్సి, బ్యాంకింగ్ తదితర ఉద్యోగాల బర్తీ పరీక్షలపై ఉచితంగా నాలుగు నెలల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం. ఏ.రషీద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న మైనారిటీ నిరుద్యోగ యువత సంబంధిత ధృవపత్రాలను జత చేసిన దరఖాస్తులను ఫిబ్రవరి 15 సాయంత్రం 5 గంటల లోగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయము కలెక్టరేట్ కాంప్లెక్స్ లో సమర్పించాలని సూచించారు.

## ప్రభుత్వ దవఖానాలకు డయాలసిస్ సెంటర్లు మంజూరు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి జిల్లా ఎమ్మెల్యేలతో జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని మారుమూల ప్రాంతాలకు చెందిన కిడ్నీ రోగులు డయాలసిస్ కై సుదూర ప్రాంతాలకు వెళ్లలేక అవస్థలు పడుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని ప్రభుత్వ దవఖానాలలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా ఆయన స్పందించి తక్షణమే మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా సీ.సీ కుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంగా మార్చాలని, అప్పంపల్లిలో హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించిన ప్రతిపాదనను మంత్రికి అందజేసినట్లు ఆయన తెలిపారు. దేవరకద్ర, సీసీ కుంట ప్రభుత్వ ఆసుపత్రులకు డయాలిసిస్ సెంటర్లను మంజూరు చేసినందుకు గాను మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# హత్య కేసు చేదనలో పోలీసులు విఫలం

- ఈ హత్య రాజకీయాలు మానుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి
- ధర్నా కు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు
- బొడ్డు శ్రీధర్ రెడ్డి పార్టీ కార్యకర్తే కాదు ఒక మంచి వ్యక్తి - బిఆర్ఎస్ నాయకులు





**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో ఎనిమిది నెలల క్రితం జరిగిన బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్యకు సంబందించిన నిందితులను నేటికి పట్టుకోకపోవటంతో భారతీయ జనతా పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు , బిజెపి రాష్ట్ర నాయకులు ధారసింగ్ ఆధ్వర్యంలో రెండు వందలమంది కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు. ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ బోడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగి తొమ్మిది మసలైన పోలీసు అధికారులు కేసులో నిందితులను ఇప్పటి వరకు గుర్తించకపోవడం విడ్డూరమని వారి కుటుంబ సభ్యులు సూచిస్తున్న వ్యక్తులను విచరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో హత్య జరిగితే సొంత మండలమైన మంత్రి హత్యకు గురైన వ్యక్తిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఈ హత్య కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈహత్య కేసుపై పూర్తి స్థాయిలో విచారణ చేసి నిందితులను పట్టుకొని శిక్షించమని చెప్పిన కూడా ఇంతవరకు నించేందులను పట్టుకోకపోవడంలో అంతరార్థం ఏంటో నియోజకవర్గం మంత్రి తన కన్నుసల్లో రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర బీజేపీ నాయకులు ధారసింగ్ మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి హత్య కేసులో కచ్చితంగా రాజకీయ అస్త్రం ఉందని లేకుంటేల కేసును ఇంత నీరు కార్చే ప్రయత్నం చేయరని మంత్రి ఆరోపనలు చేసినట్లుగా శ్రీధర్ రెడ్డికి ఇల్లిగల్ ఎఫ్ఫైర్స్ ఉంటే, అదేవిదంగా రిలీస్టేట్, డబ్బు లావాదేవీల కారణంగా హత్య జరుగుతే తొమ్మిది నెలల సమయం ఎందుకు పడుతుందని ఇప్పుడున్న టెక్నాలజీ మొహోయిస్టులనే పది రోజుల్లో కేసును పట్టుకుంటున్న తరుణంలో దానికన్నా క్రిటికల్ కేసా అని ఆయన మండిపడ్డారు. బిజెపి ధర్నాకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మద్దతు తెలిపారు మాజీ ఎంపిపి సోమేశ్వరమ్మ, జడ్పీటీసీ వెంకట్రామమ్మ , శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బొడ్డు శ్రీధర్ రెడ్డి మా పార్టీ నాయకులే కాదు మండలం లోని ప్రతి వ్యక్తికి ఆత్మీయుడని తను ఎవరికి ఎలాంటి హాని చేసే వ్యక్తి కాదని అలంటి వ్యక్తిని ఇంత కిరతంగా చంపడం వెనక కారణం ఏంటో తెలియాలని అది ఎవరు చేసిన కచ్చితంగా శిక్షినచలని ఎన్ని సార్లు పోలిస్ అధికారుల చుట్టూ తిరిగిన కేసును నీరు కార్చే ప్రయత్నమే చేస్తున్నారని ఈ నెల 25 కు భారీఎత్తున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బారి ఎత్తున్న తాలూకా స్థాయిలో ధర్నా చేపడుతామని హత్యకు సంబంధించిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని కోరారు. అనంతరం ధర్నా వద్దకు చేరుకున్న పోలిసులు బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలిస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై జగన్ మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, సీఐ కృష్ణ, ఎస్సైలు జగన్ మోహన్, సురేష్, బిఆర్ఎస్ మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పిటిసి వెంకట్రామమ్మ, మాజీ సర్పంచ్ లు గోవింద్ శ్రీధర్ రెడ్డి, చక్రధర్ గౌడ్, రామస్వామి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జగ్గారి శ్రీధర్ రెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గోపాల్, తగరం ఉగ్ర నరసింహ, నారాయణ నాయక్ అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి పరిమితమైన విద్యుత్ సబ్ స్టేషన్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఏదుట్ల గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సబ్ స్టేషన్ ప్రారంభించిన రైతులకు ఉపయోగం లేదని ఆ గ్రామ రైతులు తెలిపారు తెలంగాణ ప్రభుత్వంలో రైతులకులో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్నారని అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి సబ్ స్టేషన్ మంజూరు చేయించి పనులు పూర్తి చేయడం జరిగింది అప్పట్లో ప్రారంభం చేయలేకపోయారుఅయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో గత పది రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రి సబ్ స్టేషన్ ప్రారంభించారు కానీ సబ్ స్టేషన్ నుండి రైతులకు వోల్టేజ్ సమస్య తీరలేదని రైతులు కోరుతున్నారు.

## టిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆల భరోసా



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మండల పరిధిలోని కానాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జనంపల్లి రాజు మాతృమూర్తి జనంపల్లి కుర్మక్క గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిందిన విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కొత్తకోట, కానాయపల్లి బిఆర్ఎస్ నాయకులతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి భౌతికయానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ 5 వేలు, వడ్డే శ్రీనివాసులు 5 వేలు ఆర్థికసాయం అందించి భరోసా నిచ్చారు. వీరితో పాటు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు నెహ్రూ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదగిరి, కానాయపల్లి నరోత్తమ్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు హొటల్ రాజు, బక్క గోవర్ధన్, వెంకట్ కుమార్, సాయిలు, ధనుష్, కుర్మయ్య, గుర్రం చంద్రశేఖర్, రవీందర్ గౌడ్, నక్కల చిన్న నర్సింహా, మురళి, ప్రభుదాస్, డీకే లక్ష్మయ్య లు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



రైతులకు మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు, అనంతరం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, కుల సంఘ నాయకులు, వ్యాపారవేత్తలు, భారీ సంఖ్యలో ఎమ్మెల్యేను కలిసి శాలువా పూల బొకేలతో ఘనంగా సత్కరించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు కుల సంఘ నాయకులు వ్యాపారవేత్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడం పట్ల ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కల్వకుర్తి ప్రాంత అభివృద్దే లక్ష్యంగా, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఎజాస్, గోరటి శ్రీనివాసులు, చందన శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు షాన్వాజ్ ఖాన్, సంతు యాదవ్, గోపాల్, చంద్రకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆరిఫ్, తదితరులు ఉన్నారు.





## ఆధునిక పనిముట్లతో ఎన్నో లాభాలు



**కోస్గి మేజర్‌న్యూస్:** వ్యవసాయ రంగంలో ఆధునిక పనిముట్ల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని జీవ శాస్త్ర ఉపాధ్యాయులు వార్ల మల్లేశం అన్నారు. శనివారం కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో వ్యవసాయరంగంలో ఆధునిక పనిముట్ల పాత్ర..అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూలీల కొరత ఇబ్బందులతో పాటు, శ్రమ, పెట్టుబడి తగ్గించడంలో ఆధునిక పనిముట్లు, యంత్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తు చేశారు. నాటడం, కలుపు తీయడం, మందుల పిచికారి, ఎరువులు అందించడం, నీటిపారుదల, రవాణా, పంట కోతలు, నుర్పిడి వంటి ముఖ్యమైన పనుల్లో కొత్తగా మార్కెట్లోకి వస్తున్న వివిధ పనిముట్లు యంత్రాలు రైతులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. సబ్సిడీ లా ద్వారా ప్రోత్సాహం లభిస్తుడడంతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవగాహన పెరిగి వాటి వినియోగం గణనీయంగా పెరిగిందని విద్యార్థులకు సూచించారు. గ్రామంలోని వివిధ వ్యవసాయ కుటుంబాలకు చెందిన రైతులు ఉపయోగిస్తున్న రోటోవేటర్, హార్వెస్టర్, లెవెలర్, సీడ్ డ్రిల్, వంటి ఆధునిక పనిముట్లను ప్రత్యక్షంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి ఖర్చులు తగ్గుదల, సమయం ఆదా, వేగవంతగా పనులు పూర్తి కావడం, సాగువిస్తీర్ణం పెరుగుదల,ఉత్పాదక సామర్థ్యం పెరగడం వంటి అంశాలలో సాధిస్తున్న ప్రగతి నమోదు చేసుకున్నారు. మొక్కలనుండి ఆహారోత్పత్తి అనే పర్యంశానికి అనుబంధగావిద్యార్థులు ప్రాజెక్ట్ రూపొందించినట్లుఆయన తెలిపారు. విద్యార్థులుసైతం ఆధునిక వ్యవసాయ పనిముట్లను ఆసక్తిగా గమనించారు.

## నేడు"ఎల్ హెచ్ పి ఎస్"రాష్ట్ర కమిటీ సమావేశం

### - హాజరుకానున్న రాష్ట్ర నాయకులు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** నేడు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం మినీహాల్ లో మధ్యాహ్నం12 గంటలకు లంబాడి హక్కుల పోరాట సమితి(ఎల్ హెచ్ పి ఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుల సమావేశం నిర్వహిస్తున్నట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూర్ గ్రామానికి చెందిన విస్లావత్ చందర్ నాయక్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ నేడు జరిగే సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి భవిష్యత్ కార్యచరణ, లంబాడీలు మాట్లాడే భాష గోర్ భోలి నీ రాజ్యాంగం లోని8వ షెడ్యూల్లో చేర్చడం కోసం చర్చించనున్నట్లు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్నట్లు, ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్,రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ లతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర నాయకులు హాజరు కానునట్లు,రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు అన్ని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు హాజరుకావాలని విస్లావత్ చందర్ నాయక్ తెలిపారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన అడ్డాకుల మండల మాజీ జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధి లోని కాటవరంకు చెందిన హరిజన్ కూరగాయల బుచ్చన్న మాతృమూర్తి హరిజన్ దాసమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. గ్రామ స్థానిక బీఆర్ఎస్ నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న మండల మాజీ జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి శనివారం మృతురాలు స్వగృహానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా అడ్డాకుల మండల పరిధిలోని కాటవరం తాండకు చెందిన శంకర్ నాయక్ బ్రతుకుతెరువు కోసం లేబర్ గుంపు పనికి వెళ్లాడు గత రెండు రోజుల క్రితం కెనాల్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు మట్టి దిబ్బలు కూలి మృతి చెందాడు.మృతునికి నలుగురు సంతానం ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. ఆయన మృతదేహాన్ని శుక్రవారం సాయంత్రం స్వగ్రామానికి తీసుకొని వచ్చి శనివారం అంత్యక్రియలు నిర్వహించారు.కాగా నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి శంకర్ నాయక్ ప్రమాదవశాత్తు మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. మండల నాయకులతో కలిసి వారి స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన వారిలో అడ్డాకుల మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఖాజా గోరి, కాటవరం గ్రామ మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మీ రాజు నాయక్, శ్రీశైలం, కొండన్న, శత్రు నాయక్, పాండు, జర్పుల శంకర్ నాయక్, సందీప్, శ్రీనివాసులు, భీమ రాయుడు తదితరులు ఉన్నారు.

# గ్రామ నర్సరీలు, పల్లె దవాఖానాల ఆకస్మిక తనిఖీ

## - నర్సరీలో మొక్కల సంరక్షణ జరగాలి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉర్కొండ, వెల్దండ మండలాల్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పర్యటించి గ్రామ నర్సరీలు, పల్లె దవాఖానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో గ్రామాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఉర్కొండ, కోట్ర గ్రామాల్లోని నర్సరీలను కలెక్టర్ సందర్శించి మొక్కల సంరక్షణ, నాణ్యమైన మట్టి మరియు విత్తనాల వినియోగం వంటి అంశాలపై నర్సరీ సిబ్బందితో మాట్లాడారు. నర్సరీలలో మొక్కల పెరుగుదల బాగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. నర్సరీల నిర్వహణలో ఉపాధిహామీ సాంకేతిక సహాయకులు, కార్యదర్శులు, వనసేవకులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలు నిర్వహణకు ఉపయోగించే నాణ్యమైన మట్టి రకాలు, విత్తనాలు, నీటి సరఫరా వంటి అంశాల పై అధికారులతో చర్చించి వివరాలు సేకరించారు. అనంతరం కోట్ర గ్రామంలోని పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు సులభంగా అందుబాటులో ఉండేందుకు పల్లె దవాఖానాలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోడానికి ఈ దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.అంతకుముందు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఊర్కొండ పేట గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కలెక్టర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజారులు కలెక్టర్ కు ఆశీర్వాదాలు అందించి, తీర్థ ప్రసాదాలను అందజేసి, ఈనెల 25వ తేదీ నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరగనున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలోపు కోటకొండను మండలంగా ప్రకటించాలి

## - హామీ నిలుపు కాలేదని బిజెపి, బిఆర్ఎస్ నిరసన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కోట కొండ గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ శనివారం నారాయణపేట మండలం కోటకొండలో బిజెపి,బి ఆర్ ఎస్ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతు కోటకొండ మండల ఏర్పాటు కు అన్ని అర్హతలు ఉన్నాయ ని ఈ గ్రామాన్నిమండలంగా ప్రకటిస్తే ఈ పరిసర గ్రామాల న్నీ అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రధానంగా విద్యా,రైతుల ఇక్కట్లు, నిరుద్యోగులకు ఉపాధి వ్యాపార అభివృద్ధి జరుగుటకు అవకాశముందని తెలిపారు. జనాభా పరం గాచూసినా ప్రభుత్వ హాస్పిటల్, హైస్కూల్, హైస్కూల్ పరీక్ష కేంద్రము, బ్యా%శీ%క్, ఆయుర్వేదిక్ హాస్పిటల్, పశువుల దవకాన ఇలా చెప్పుకుంటూ పోతే మండల ఏర్పాటుకు కోటకొండ అన్ని అర్హతలు ఉన్నాయని తెలియ జేశారు.ఎన్నికల ముందు అప్పటి డిసిసి అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గ కానీ , ఎంపీ ఎలక్షన్ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి కచ్చితంగా కోటకొండ, గార్లపాడ్, కాన్కుర్తి గ్రామాలను మండలాలుగా ప్రకటిస్తా అని చెప్పి నేటికీ పదమూడు నెలలు గడు స్తున్నా ఈనాటికీ ఉలుకుప లుకు లేదనీ విమర్శించారు. ఈ మధ్యన జరిగిన కేబినెట్ తీర్మానం లో కూడా పదకొండు మండలాల్లో కోటకొండ, గార్లపాడ్, కాన్ కుర్తి,కూడా చేర్చి స్థానిక సంస్థల ఎన్నికలలోపు మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కోటను మండలం ఏర్పాటు చేసే వరకు ఉద్యమ కార్యా చరణ ప్రకటించి మండల ఉద్యమాన్ని ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కేంచె శ్రీనివాసులు , బిఆర్ఎస్ నాయకులు ఈడిగి వెంకట్రాములు గౌడ్, వేపూర్ రాములు, మాజీ ఉపసర్పంచ్ లు వేపుర్ నర్సిరెడ్డి , కనకప్ప గౌడ్ ,మండల సాధన సమితి కో కన్వీనర్ చెనప్ప యాదవ్, సాక ప్రవీణ్ , కొంగరి రాములు,వేపూర్ రవి, సాకలి రామకృష్ణ, చేందులాల్ ,వరంగల్ చంద్రశేఖర్, నారాయణ రావు, చెవుల మల్లేష్, ఉత్కూర్ సంతోష్ ,మంగలి తిరుపతి, ఎడ్ల కుర్మయ్య , ఫయాజ్,కావాలి వెంకటేష్, కావాలి నర్సింలు , కావాలి వెంకటేష్, అజీమ్ పాషా, చెవుల నరేష్, బీ. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల చేయుత ఆదర్శనీయం : ఎంపీడీవో చంద్రశేఖర్

### - పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ చేసిన చక్రధర్ రావు



**లింగాల,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి దాతలు ముందుకు వచ్చి చేయూత అందించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడం ఆదర్శనీయమని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్థానికుడైన దాత రంగినేని చక్రధర్ రావు వితరణ చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎంపీడీవో చంద్రశేఖర్ ప్రారంభించారు. దాతలు అందిస్తున్న విద్యాసాకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నదని అన్నారు. నిరుపేదల్లో విద్యా శాతాన్ని పెంచడానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలతోపాటు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చు కోవాలని సూచించారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని కాబట్టి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి చదివించాలని కోరారు . పేద విద్యార్థులకు త్రాగునీటి సమస్య నివారించడానికి పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను దాత చక్రధర్ రావు ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులకు వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాత రంగినేనిచక్రధర్ రావు, హెచ్ఎం పాండురంగం, పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ నాగమణి, మాజీ సర్పంచ్ బండి ఎల్లయ్య, ఉపాధ్యాయులు హరికృష్ణ,రేష్మా తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి : అడిషనల్ కలెక్టర్ అమరేందర్



**చారకొండ: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల సర్వేను లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని ఆడిషనల్ కలెక్టర్ ఆమరేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి మండలంలో నిర్వహిస్తున్న సర్వే గురించి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సర్వేను గ్రామాల్లో ఈనెల 20 వరకు పూర్తి చేయాలని అన్నారు. 21న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి సర్వే నివేదికలను జిల్లా అధికారులకు పంపించాలని చెప్పారు. సర్వేలో ఏలాంటి అవకతవకలు జరుగకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునిత, ఎంపీడీవో ఇసాక్‌హుసేన్, డిప్యూటీ తహసీల్దార్ విద్యాదరిరెడ్డి, ఎంపీవో వెంకటేష్, ఆర్ఐ భరత్, పంచాయతీ కార్యదర్శి గణేష్ ఏఈవోలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చెస్ విజేతను సన్మానించిన వాకిటి శ్రీధర్ కౌన్సిలర్ భార్గవి ప్రేమ్ నాథ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఓపెన్ చెస్ చాంపియన్షిప్ వనపర్తి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అండర్ 11 ఇయర్స్ స్థాయి చెస్ పోటీలలో వనపర్తి పట్టణం 29వ వార్డుకు చెందిన డాక్టర్ రవిచంద్ర శిరీష కుమారుడు రవీష్ చంద్ర జూనియర్ చెస్11 సంవత్సరాలలోపులో జరిగిన చెస్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొందాడు ఈ సందర్భంగా స్థానిక బారాస జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ భార్గవి ప్రేమ్ నాథ్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా జిల్లా భారత రాష్ట్ర సమితి అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో ఛాంపియన్ పొందిన బాబును అధిగమించి విజయం సాధించిన రవిచంద్రను ఘనంగా సన్మానించి అభినందించారు ఇంకా ముమ్ముందు జాతీయస్థాయిలో ఈ యొక్క ప్రతిభను కనబరిచి తల్లిదండ్రులకు వనపర్తి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని దీనికి రాష్ట్ర స్థాయి లో విజేత గా నిలిచిన రవీష్ చంద్ర ను తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని మీకు కావలసినటువంటి సహాయ సహకారాలు మా వైపు నుండి సంపూర్ణంగా అందజేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రవిచంద్ర తాతయ్య విశ్వమోహనా చారి సత్యనారాయణ చారి సత్యనారాయణ గౌడ్ మాధవ రావు పల్లి శ్రీనివాసులు ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలు



**వెల్దండ, మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్. మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్. వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు తినిపించారు. అనంతరం య న్నం హాస్పిటల్. చైర్మన్. హరి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ.. సింగిల్ విండో డైరెక్టర్. కృష్ణ. నాయకులు పర్వత్ రెడ్డి హమీద్. ఎర్ర. శ్రీను. ముదిరాజ్. కృష్ణ ముదిరాజ్. జంగయ్య యాదవ్. రాజు యాదవ్. రషీద్. అలీ. పుల్లయ్య. కష్టాలు. యాదమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# ఫిజిక్స్ అరుణ్‌కు తెలుగు తేజం జాతీయ విశిష్ట సాహితీ పురస్కారం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత, విశ్లేషకులు ఫిజిక్స్ అరుణ్ కుమార్ కు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు తేజం జాతీయ విశిష్ట సాహితీ పురస్కారం ప్రకటించారు.ఈ నెల 21 న విజయవాడలో జరిగే కార్యక్రమంలో అందజేస్తారు.ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ కార్యదర్శి గా వుంటూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో తన వంతు పాత్ర పోషిస్తున్నానని, సైన్స్ మరియు సాహిత్యంలో తన రచనలు కవితలు,వ్యాసాలుగా ప్రముఖ దినపత్రికల ఎడిటోరియల్ పేజీలో ప్రచురించబడుతున్నాయని, తనను ప్రోత్సహిస్తున్న అన్ని పత్రికల వారికి ధన్యవాదాలు తెలిపారు.త్వరలోనే తన తొలి కవితా సంపుటి ని ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు.తనకు ఈ పురస్కారం ప్రకటించిన సంస్థల నిర్వాహకులు సి.కె.వి.రావు మరియు కె.రాఘవేంద్రలతో పాటు శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ మరియు జాతీయ కమిటీ సభ్యులు తనను ప్రోత్సహిస్తూ అభినందనలు తెలిపిన శ్రీనివాస్,నవ్య కిరణ్ రెడ్డి, ఎల్లన్న, సంతోష్,నారాయణ, సురేష్, జ్ఞానేశ్వర్, రామకృష్ణ, రఘునందన్ రెడ్డి, తదితరులు, ప్రింటింగ్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా కు అరుణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలో పియూకి న్యాక్ బృందం రాక

## - యూనివర్సిటీ క్యాంపస్‌తో పాటు పీజీ సెంటర్లలో న్యాక్ మాక్ టీం సందర్శన





**మహబూబ్‌నగర్ పీయూ మేజర్‌న్యూస్:** జనవరి 23 ,24 ,25 తేదీలలో పాలమూరు యూనివర్సిటీకి న్యాక్ బృందం పర్యటిస్తుందని వీసీ శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. పాలమూరు యూనివర్సిటీలో నలుగురు సభ్యులతో కూడిన న్యాక్ మాక్ టీం నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీ చేశారు. ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ ,ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర కిరణ్, యూనివర్సిటీ పీజీ కాలేజీ లోని అన్ని విభాగాలలో ఫాకల్టీ ప్రొఫైల్స్ , పరిశోదన పత్రాలు, ల్యాబ్ సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి,పరీక్షల నిర్వహణ, రిజల్ట్స్ విశ్లేషణ మొదలగు అంశాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ సమగ్రంగా ఉండాలని సూచనలు చేశారు. ప్రొఫెసర్ వీరేశం ,సంయుక్త సంచాలకులు డాక్టర్ అంకం భాస్కర్ ,ఫార్మసీ కాలేజీలో అన్ని డిపార్ట్మెంట్స్ లో డాక్యుమెంట్లు ,హాస్టల్లో మెనూ తదితర అంశాలను పరిశీలించి,మెరుగైన న్యాక్ కోసము మెలకువలు చెప్పారు. ప్రొఫెసర్ నాగేశ్వరరావు ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య ,గద్వాల్ పీజీ సెంటర్ లో న్యాక్ కు అవసరమైన ఫైల్స్ ను క్రమపద్ధతి లో పెట్టి, న్యాక్ బృందం అడిగిన డేటా ను మాత్రమే చూపించాలని అన్నారు. ప్రొఫెసర్ శ్రీనివాసులు ,ప్రొఫెసర్ జైపాల్ రెడ్డి ఒక బృందంగా ఏర్పడి కొల్లాపూర్ పీజీ సెంటర్ మరియు వనపర్తి పిజి సెంటర్ లో మౌలిక వసతులు మరియు పరిశోధనలకు సంబంధించిన డాక్యుమెంట్స్ పై ప్రధానంగా దృష్టి సారించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,న్యాక్ మాక్ టీం కు ధన్యవాదములు అని, న్యాక్ మాక్ టీం చేసిన పలు సూచనల ఆధారంగా అన్ని విభాగాల అధిపతులు, క్రైటీరియా కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు సిద్ధంగా చేయాలని, మెరుగైన న్యాక్ గ్రేడింగ్ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప ,ఐ క్యు ఏసి డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,తదితరులు న్యాక్ మాక్ టీం కు ధన్యవాదములు తెలిపారు.

# ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీల విజేతగా నిలిచిన కార్వాంగా గ్రామ జట్టు



**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలనుండి సంక్రాతి పండుగ సందర్భంగా ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈసంవత్సరం సంక్రాతి పండుగ క్రికెట్ పోటీలు విజయంతగా జరుపడం జరిగింది. ఈ సారి ఉమ్మడి జిల్లా లోని వివిధ గ్రామాల నుంచి 26 జట్టు లు పోటీలో పాల్గొన్నారు.శుక్రవారం కర్వాంగా, గుడిపల్లి గ్రామాల జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగగా అందులో కర్వాంగా జట్టు విజేత గా గెలిచి ప్రథమ బహుమతి గెలుచుకుంది, ఓటమి చేందిన గుడిపల్లి జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకుంది, విజేత కు ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్ లోడే రఘు యాదవ్ 35,516/- రూపాయలు నగదు బహుమానం ఇవ్వడం జరిగింది, గుడిపల్లి జట్టుకు ద్వితీయ బహుమానం వివేకానంద విద్యానిలయం ప్రిన్సిపాల్ శ్యాం సుందర చారి 15,116/- రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కు సహకారం అందజేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణ, భోజనం ఖర్చులకు గ్రామ కాంగ్రెస్ నాయకుడు సుల్తాన్ అలీ 13,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది, క్రీడా సామాగ్రి కోసం గ్రామ కాంగ్రెస్ నాయకుడు లోడే శ్రీశైలం 10,000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ డబ్బులు సహాయం, గ్రామస్తుల సహకారం వల్లే ఈ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు. ధాతలకు నిర్వాహకులు సన్మానం చేశారు. వచ్చే సంవత్సరం పోటీలకు క్రికెట్ మాట్ అందజేయడం కోసం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగం ప్రతాప్ రెడ్డి ముందుకు రావడం జరిగింది. అయన నిర్ణయనికి నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.నిర్వాహకులు ముద్దం మనోహర్ రెడ్డి, గణేష్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, మల్లేష్, లిఖిత్ గౌడ్, జయరాం, రాంబాబు,కతే రాముడు,గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ పాపులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అమలుకై లక్ష డప్పులు వేయి గొంతులు ప్రదర్శన జయప్రదం చేయాలి

## - యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు సొట కాశిం





**లింగాల,మేజర్ న్యూస్:** ఎస్సీవర్గీకరణతోనే అన్ని రంగాలలో వెనుక బడి ఉన్న మాదిగలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సొటా ఖాసీం అన్నారు. శనివారం మండల కేంద్రమైన లింగాలలో జరిగిన మండల మాదిగ నాయకుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యంఆర్పియస్ జిల్లా అధ్యక్షులు సొట కాశిం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే రిజర్వేషన్ ఫలాలు సమానంగా అందుతాయని పిలుపునిస్తూ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి గత 30 ఏళ్ళుగా అనేక ఉద్యమాల చేస్తూన్నారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగబద్ధమైన అని అంబేద్కర్ కలలు కన్న సమాజం కోసం ఉమ్మడిగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమాన అవకాశాలు కల్పించడానికి ఎస్సీ వర్గీకరణ ఒక సాధనంగా ఉపయోగపడుతుందని అన్నారు. అందరికీ సమన్యాయం దక్కాలంటే ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ తో ఫిబ్రవరి 7 తేదీన హైదరాబాద్ లో లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి మాదిగలు తరలిరావాలని కోరారు. యంఆర్పియస్ మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పానుగంటి సిద్దు ,ప్రధాన కార్యదర్శిగా గుమ్మకొండ ఈశ్వర్, ఉపాధ్యక్షులుగా పాపకంటి బాబు, గుడిపల్లి గోవింద్, కార్యదర్శులుగా కడియం నిరంజన్ , ప్రచార కార్యదర్శి బుడిగా మహేష్, చుక్క శ్రీనివాస్, కోశాధికారి ఒగ్గు రాము,గౌరవ అధ్యక్షులు బంగారయ్య, సలహాదారులు పరమేష్ బాబు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యంయస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మహేష్, యంఆర్పియస్ జిల్లా నాయకులు కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ మహాసభ పట్టణ అధ్యక్షునిగా హరి ప్రసాద్ చారి

## - కులవృత్తులను కాపాడుకోవాలి : మెత్తుకాడి శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** శనివారం స్థానిక రామాలయ కళ్యాణమండపంలో జరిగిన పట్టణ బీసీ మహాసభ సమావేశంలో బీసీ సభ పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.అధ్యక్షునిగా హరిప్రసాద్ చారి ,ప్రధాన కార్యదర్శిగా అశోక్ నాయి ,కోశాధికారిగా జీకే రమేష్ ,కో ఆర్డినేటర్ గా వి.బిక్షపతి చారిని,ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్టుకాడి శ్రీనివాస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కనుమూరి బ్రహ్మయ్య లు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రామచంద్రయ్య అధ్యక్షతవ్వహించగా కోడూరు బిక్షపతి చారి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు .తనపై నమ్మకం పై ఉంచి ఏకగ్రీవంగా పట్టణ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సభ్యులందరూ కూడా హరిప్రసాద్ చారి ధన్యవాదాలు తెలిపారు .హరిప్రసాద్ మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల సంక్షేమమునకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. పరస్పర సహకారంతో సమిష్టి కృషితో కుల వృత్తులను కాపాడుకోవాలని సాధికారత సాధించాలని ప్రభుత్వ పథకాలను నిర్ధాత్మకమైన కార్యాచరణతో అందిపుచ్చుకోవలని మెట్టుకాడీ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. అన్ని విషయాల్లో ఒకరికొకరు తోడుగా ఉండి సమస్యల పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధి రామప్ప ,మేదరి రాములు ,మాజీ కౌన్సిలర్ పురుషోత్తం ,శ్యాంసుందర్ ,లక్ష్మయ్య ,గోనెల రాములు తదితర కూలసంఘ నాయకులు పాల్గొన్నారు.

# మైనారిటీస్ సంక్షేమ స్టడీ సర్కిల్ నందు ఉచితంగా శిక్షణా తరగతులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ మైనారిటీస్ సంక్షేమ స్టడీ సర్కిల్ ఆద్వర్యంలో గ్రూప్స్-1,2,3,4, ఆర్ఆర్బి, ఎస్ఎస్సి మరియు బ్యాంకింగ్ తదితర ఉద్యోగాల బర్తీ పరీక్షలపై ఉచితంగా నాలుగు నెలల పాటు శిక్షణా తరగతులు నిర్వహించబడునని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం ఎ రషీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి ఉన్న మైనారిటీ నిరుద్యోగ యువత సంబంధిత ధృవపత్రాలను జత చేసిన దరఖాస్తులను ఫిబ్రవరి 15 సాయంత్రం 5గం, లోగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయము కలెక్టరేట్ కాంప్లెక్స్ నందు సమర్పించగలరని కోరారు.

# సూర్య తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను విడుదల చేసిన నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లోకుర్తి గ్రామంలో సూర్య తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను శనివారం ఉదయం యువ నాయకులు సాయికిరణ్ ,ఎంబీసీ సంచార కులాల నారాయణ పేట జిల్లా అధ్యక్షులు జోగి రాజు, మాజీ ఎంపిటీసీ రాచప్ప మరియు నాయకుల ఆధ్వర్యంలో క్యాలెండర్ విడుదల చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ సమాజంలో రిపోర్టర్ల పాత్ర చాలా కీలకమైందని, వారు ప్రభుత్వానికి ,ప్రజలకు ఒక వారధిలా ఉంటారని పేర్కొన్నారు.ఎక్కడ సమస్య వచ్చినా ధైర్యంగా అక్కడికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిరవహించిన అధికారులు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గ్రట్రెడ్డి పల్లి గ్రామంలో శనివారం మండల అధికారులు అగ్రికల్చర్ ఆఫీసర్ అజయ్ కుమార్ మరియు జూనియర్ అసిస్టెంట్ మురుగయ్య ఆధ్వర్యంలోగ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,గ్రామానికి చెందిన రైతులకు వ్యవసాయం కోసం సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. రైతులు తమ పొలంలో గుట్టలు, చెట్లు, రాళ్లు, రప్పలు ఉన్న (నాన్ కల్టివేట్) వ్యవసాయేతర భూములన్నింటికి రైతు భరోసా ఇవ్వడం జరగదన్నారు. అలాంటి భూములు ఏమైనా ఉంటే వారి లిస్ట్ తయారు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పోలికే పహాడ్‌లో వైద్య శిబిరం




**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలంలో బహదూర్ వెంకటరామిరెడ్డి కళాశాల బీఫార్మసీ విద్యార్థులచే ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంపీ కుసుమ డాక్టర్ సర్వస్యతి అంజలి పాల్గొని 31 మంది బీఫార్మసీ విద్యార్థుల చేత శిబిరం ఏర్పాటు చేశారు గ్రామంలో 300 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు ముఖ్యంగా బీపీ షుగర్ బ్లడ్ గ్రూపు పరీక్షలు చేయగా అందులో 80 శాతం మంది ప్రజలకు షుగర్ ఉందని వైద్యులు గుర్తించారు గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించడానికి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి సహకరించారు దీంతో కళాశాల యజమాన్యం తరఫున సత్య శిలా రెడ్డికి సన్మానం చేశారు మెడికల్ క్యాంపుకు ముఖ్య కారణమైన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ ను సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వారణాసి విద్యార్థులు గ్రామ ప్రజలు లు పాల్గొన్నారు.

# మండలంలో పలు శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్న మెగారెడ్డి

**- తాటిపాముల గ్రామంలో 5లక్షల వ్యయంతో గ్రామంలో ప్రధాన సిసి రోడ్డు నిర్మాణం**
**- చెరువు కట్ట బలోపేతం పంట కాలువల మరమ్మత్తులకు ప్రత్యేక చర్యలు**





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగాపురం మండలం తాటిపాముల గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తారని ప్రభుత్వం పరంగా అందజేసే పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చూస్తానని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. 18 లక్షల వ్యయంతో గ్రామంలోని పాఠశాలలో నిర్మించే అదనపు గదుల మరియు 5లక్షల సి సి రోడ్డు నిర్మాణాలకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టిందని ఆర్ టి సి బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం, సబ్సిడీ సిలిండర్లు, అనేక పథకాలను అమలు చేసిందన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ నాటి నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇల్లు లేని నిరుపేదలకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంలో అమలుపరిచే తులం బంగారం, మహిళలకు 2500 మృతి, 4000 పెన్షన్ అమలు చేస్తామని ఆయన చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్దజీత గాడిలా పని చేస్తానని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనే అని, నేను కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గానే ఉన్నానని, మన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కాంగ్రెస్ పార్టీనే అని, రానున్న ఎన్నికల్లో సైతం ప్రతి గ్రామం నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీలను కాంగ్రెస్ పార్టీ వల్లనే గెలిపిస్తే అభివృద్ధి త్వరితగతిన అవుతుందని ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తులను గెలిపించాలని ఆయన సూచించారు. మండల పరిధిలోని తాటిపాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుంది అని దాంతోపాటు, నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్ రాబోతుందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి పిఏసిఎస్ దీర్ఘకాలికరణాలు తీసుకున్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వన్ టైం సెటిల్మెంట్ ఓ టీ సి వెసులుబాటును కల్పించిందని అన్నదాతలందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని తాటిపాముల, కంబల్లాపురం, నాగసానిపల్లి మరియు వెంకటాపురంగ్రామలలో 27 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు కే హెచ్ వి బి పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ పార్వతమ్మవెంకటయ్య నాయుడు,తాసిల్దార్, ఎంపీడీవో, పంచాయతీరాజ్, డి ఇ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణులకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలి

**- నాయీ మిత్ర మండలి రాష్ట్ర కన్వీనర్ అశ్విని చంద్రశేఖర్**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** సమాజంలో అత్యంత వెనుకబడిన నాయీ బ్రాహ్మణులకు విద్యా,ఉద్యోగ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని నాయీ మిత్ర మండలి రాష్ట్ర కన్వీనర్ అశ్విని చంద్రశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ఏడాది జరిగిన డిఎస్సిలోఉత్తమ ర్యాంకులు సాధించి ఉపాధ్యాయులుగా నియమకమైన మహబూబ్ నగర్ కు చెందిన యం.గోపాల్ (ఎస్ఎ - తెలుగు, జడ్పీ హెచ్ ఎస్ వడ్యాట్) ఎంపిక కాగా ఆయన పెద్ద కుమారుడు జంపుల బాను ప్రకాష్ ( ఎస్ ఎ గణితం, జడ్పీ హెచ్ ఎస్ రేనివట్ల) కు ఎంపి కయ్యారు. అంతకు ముందు గోపాల్ కుమారుడు జంపుల చంద్రకాంత్ మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజినీర్ గా ఉద్యోగం సాధించిన నేపథ్యంలో నాయీ మిత్ర మండలి ఆధ్వర్యంలో తండ్రి కొడుకులను శాలువాలతో సత్కరించింది జ్ఞాపికలను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడిచినా నాయీబ్రాహ్మణులు విద్యా, ఉద్యోగ రంగాల్లో ఎలాంటి అభి వృద్ధి సాధించలేక పోయారని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా నాయీబ్రాహ్మణుల పిల్లలు చదువుకునేందుకు ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేయాలని, ఉన్నత విద్యలు చదువుకునేందుకు, అవసరమైన ఆర్థిక సహకారం అందించడం తో పాటు ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన తండ్రి కొడుకులు గోపాల్, బాను ప్రకాష్, చంద్ర కాంత్ లను ప్రతి నాయీబ్రాహ్మణ విద్యార్థి ఆదర్శంగా తీసుకొని విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయీ మిత్ర మండలి జిల్లా ఉపాధ్యక్షులు నాగు నాథ్, యువత అధ్యక్షుడు మణిపాల రాము, జంపుల రఘు, యం. ఈ.మురళీకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వ్యవసాయ భూముల సర్వే : తహసీల్దార్ జయరాములు

**- ఉమ్మడి మండలల్లో ఇండ్ల సర్వే మ్యాపును పరిశీలిస్తు సర్వే జరుపుతున్న తహసీల్దార్ జయరాములు ఆర్ ఐ శ్రావణ్**



**మద్దూరు మేజర్ న్యూస్:** పకడ్బందిగా గ్రామాల్లోని ఇండ్లను సర్వేలు జరుపుతున్నామని. కొత్తపల్లి తహసీల్దార్ జయరాములు తెలిపారు. శనివారము మండల కేంద్రంలో ఎమ్మార్వో , జూనియర్ అసిస్టెంట్ సర్వేర్ మరియు గ్రామంలో రెవెన్యూ అధికారులు వాడవాడలు తిరుగుతూ ఇంటింటి సర్వేచేస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రధానంగ అగ్రికల్చర్, నాన్ అగ్రికల్చర్ కు సంబందించిన నివాసాలను పరిశీలించి అగ్రికల్చర్ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్నట్లయితే వాటిని సర్వే చేసి ఎన్ని గుంటల్లో ఇండ్లు నిర్మించారు. రైతు పట్టా పాస్ బుక్కులో ఇంకా ఎందుకు తొలగించ లేదని అలాంటి వ్యవసాయ భూములను రెవెన్యూ రికార్డులో ఉన్న భూములను విక్రయించుకున్న భూములను గుర్తించి గ్రామ సభల్లో సంబంధిత రైతులకు తెలిపి ఇట్టి సర్వే నంబర్ లోని భూముల వివరాలను జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తామని ఎమ్మార్వో తెలిపారు. అనంతరం ఇండ్లకు పోయిన భూములకు నాలాకు కన్వర్ట్ చేస్తామని తెలిపారు.

# తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన నల్లమల వాసి మండికారి బాలాజీ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన మొదటి సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదిక మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరమ్, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21న విజయవాడలో జరుగుతున్న జాతీయ ప్రతిభా పురస్కారానికి మన నల్లమలకు చెందిన ప్రముఖ వచనకవి మండికారి బాలాజీ ఎంపికయ్యారు. వీరికి శ్రీ శ్రీ కళావేదిక సీఈఓ కత్తిమండ ప్రతాప్ తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారంలి%శ్రీ% అంద జేయనున్నారని శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, కార్యదర్శి ఈశ్వరీ బాయిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు శ్రీ శ్రీ కళావేదికలో మండికారి బాలాజీ అనేక సామాజిక అంశాలయిన కుల రక్కసి, యువతపై డ్రగ్స్ ప్రభావం, స్నేహం, చరవాని, దేశభక్తి, సోషల్ మీడియా, మానవనైజం, భ్రూణ హత్యలు, వృద్ధాశ్రమం, ప్రకృతి భీభత్సం, స్వాతంత్ర్య సమర యోధులు, బతుకు జట్కాబండి, ఆమె, మనిషి మానవత్వం, ఓటు నోటు, యువత భవిత, మాయమైపోతున్న మనిషి, నైజం, మంతకలుస్తున్న మానవత్వం ,పర్యావరణానికో మొక్క నాటుదాం, తెలుగు జాతికీర్తి శిఖరం ఎన్టీఆర్, పుడమితల్లి అంశాలపై చేసిన రచనలు టాప్‌లిస్టులో నిలిచాయి. సామాజిక అంశాలపై రచనలను ప్రోత్సహిస్తూచైతన్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక సారధి కత్తిమండ ప్రతాప్ నన్ను జాతీయ పురస్కారానికి ఎంపిక చేయడంపై హృదయ పూర్వక ధన్యవాదాలుతెలియజేస్తున్నట్లు బాలాజీ తెలిపారు. బాలాజీ కి పురస్కారం రావడం పట్ల దక్షిణ భారత కటిక్ సంఘం అధ్యక్షులు డబ్బికార్ శ్రీనివాసులు, ప్రముఖ సాహిత్య మిత్రులు కళ్యాణ్ కార్ గోపాల్ జీ,కమలేకర్ నాగేశ్వర్ రావు, మల్లేకేడి రామోజీ, శ్రీమతి పోలసాయిజ్యోతి ,మిత్రమండలి సభ్యులు బాణాల హరీష్‌కుమార్, గంగాపురం శ్రీనివాస్, గోరక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్ ,అంజనీమాత సేవాసమితి అధ్యక్షులు సునీతబాయి మరియు సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఉమామహేశ్వర కొండపై తృటిలో తప్పిన ప్రమాదం

### - కొండ దిగుతుండగా బస్సు అదుపుతప్పింది.

### బస్సులో సుమారు 60 మంది ప్రయాణికులు.

### తప్పిన పెను ప్రమాదంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు.



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో గల ఉమామహేశ్వరం కొండపై వెలసిన ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల జాతర భాగంగా అచ్చంపేట ఆర్టీసీ డిపో నుండి కొండపైకి ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం కొండపై నుండి వస్తున్న ఏపీ 21జెడ్ 0195 నెంబర్ గల ఆర్టీసీ బస్సు ఉమామహేశ్వర మూడవ ఘాట్ రోడ్డు వద్ద అదుపుతప్పి పక్కకు దూసుకెళ్లింది. ఈ క్రమంలో బస్సులో సుమారు 60 మందికీ ప్రయాణికులు భక్తులు ఉన్నారు. మలుపు వద్ద బస్సు కంట్రోల్ కాకపోవడంతో డ్రైవరు చాకచక్యంతో ప్రమాదం చోటుచేసుకోకుండా అప్రమత్తత తో గుట్టకు తగులుకొని బస్సు నిలిచిపోయింది బస్సులో ఉన్న ప్రయాణికులు ఏం జరుగుతుందోనని బిగబట్టుకొని ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ అధికారులు ఘాట్ ఏరియాలో కొండపైకి కండెషన్ గల వాహనాలు నడుపాలని భక్తులు కోరుతున్నారు. ఆర్టీసీ డ్రైవర్లకు 24 గంటలు డ్యూటీ కాకుండా కాస్త విశ్రాంతి ఉండేలా డిపో అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ప్రయాణికులు వాపోయారు.

## ఆన్‌లైన్ సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఆన్ లైన్ సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా డెకత్ లాన్ అనే మొబైల్ యాప్‌లో పెట్టుబడి పెడితే రోజూ వారిగా అత్యధిక డబ్బులు వస్తాయనే ప్రచారంతో చాలామంది చదువుకున్న వారు, ఉద్యోగులు, సామాన్యులు లక్షలాది రూపాయలు పెట్టారని తెలిపారు, గత 5 రోజులుగా యాప్ పనిచేయకపోవడంతో చాలామంది మోసపోయా మని గ్రహించి ఎటూ చెప్పుకోలేక , ఫిర్యాదు చేయలేక లోలోపల భాధపడుతున్నారని పేర్కొన్నారు, మోసపోయిన వారు నిర్భయంగా సైబర్ క్రైమ్ 1930 కి ఫోన్ చేయడం , సైబర్ క్రైమ్ అఫిషియల్ వెబ్ సైట్ లో లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయాలని అనిల్ గౌడ్ తెలిపారు. ఎక్కువగా మధ్యతరగతి ప్రజలు రూపాయి, రూపాయి ఖర్చు చేయకుండా కూడబెట్టుకోని ఇలా ఎక్కువ డబ్బులు వస్తాయంటే ఆశపడి డబ్బు పెట్టాక మోసపోయామని గ్రహించి కనీసం ఎవ్వరికీ చెప్పుకోలేక పరువుపోతుందేమో అని ఫిర్యాదు చేయలేకపోతున్నారని తెలిపారు, ఇలాంటి ఫేక్ యాప్ లను ప్రజలు నమ్మొద్దని సూచించారు, సైబర్ నేరల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అనిల్ గౌడ్ పేర్కొన్నారు.

## సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**అమరచింత, మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు ఈనెల 25 నుంచి నాలుగు రోజులపాటు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ మండల నాయకులు బి వెంకటేష్, ఆర్ .ఎన్ రమేష్ లు తెలిపారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కై కేంద్ర రాష్ట్ర నాయకులు ఆ మహాసభలలో కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈనెల 25,26,27,28 తేదీలలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇట్టి మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్ బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం పాల్గొనుచున్నారని ఆయన తెలిపారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బుచ్చన్న, నరసింహ, కరుణాకర్, వెంకటేష్, ప్రభాకర్, శ్యాంసుందర్, విజయ్, సుజ్ఞానం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు నిష్పక్షపాతంగా రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో పనిచేయ్యాలి : జిల్లా కలెక్టర్ సంతోష్





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలో శనివారం ఐజ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కలెక్టర్ సంతోష్ రైతు భరోసా రేషన్ కార్డుల ప్రక్రియ ను పరిశీలించారు. అనంతరం రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నారు, ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్,అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఐజ మండలంలోని సర్వే నంబర్లు 913, 930, 518, వడ్డేపల్లి శివారులోని సాగు చేయని భూములను స్వయంగా పరిశీలించారు. కిష్టాపురం గ్రామం లోని పంచాయితి కార్యాలయాన్ని ఆకస్మిక తనికీ చేసి, కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించే సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు జ్యోతి, ప్రభాకర్, ఎంపీడీఓ వెంకటయ్య,జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, ఆర్.ఐ.లు , ఏఈఓలు, పంచాయతీ సెక్రెటరీ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐజ మున్సిపాలిటీలోనీ సమస్యల పరిష్కారానికై కలిసి నడుద్దాం : బిజెపి ఒక్కరోజు దీక్ష



**అయిజ మేజర్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ ఆధ్వర్యంలో, మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కలిసి నడుద్దామని అన్నారు. పాలకులు మారిన పాలన విధానం మారలేదని, అందరూ కలిసి ఒక్కటై పలు సమస్యల పరిష్కారానికై పోరాటం చేద్దామన్నారు పట్టణ అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయటం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయటం, కోర్టును, ఫైర్ స్టేషన్ ను మంజూరు చేయటం, 50 పడగల ప్రభుత్వ వైద్యశాలలు నిర్మించడం, పాత పోలీస్ స్టేషన్లో గ్రంథాలయంగా మార్చటం, నూతన గ్రంథాలయాన్ని నిర్మించడం, మున్సిపాలిటీలో 20 వార్డులను 30 వార్డుగా పెంచడం, ప్రధాన కూడలిలో ఐమాక్స్ బలుపులను ఏర్పాటు చేయటం, కంట్రోల్ రూమ్ లో తెరిచి, పట్టణం ఇరువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని కంట్రోల్ రూమ్ కు మరియు పోలీస్ స్టేషన్కు అనుసంధానం చేసి, వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, తెలంగాణ చౌరస్తా నుంచి సంత బజార్ బ్రిడ్జి వయా మాధవ్ థియేటర్ వరకు ఉన్న 33 సీట్ల డొంగు రస్తాను గుర్తించడం, పెద్ద వాగు పైన ఉన్న బ్రిడ్జికి ఇరువైపులా బీటీ రోడ్డును ఏర్పాటు చేయడం, వాల్మీకి గుడి దగ్గర నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేసి రోడ్డును వెడల్పు చేయడం, గుంత రామప్ప గుడి దగ్గర ఉన్నటువంటి శిథిలావస్థలో ఉన్నటువంటి పాఠశాల బిల్డింగును తొలగించి, దాని స్థానంలో కొత్త భవనాన్ని కట్టించి పాఠశాలకు అందించడం, సంత బజారులో శిథిలావస్థలో ఉన్నటువంటి పాత గ్రంథాలయాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించి బస్తీ దవఖానను ఏర్పాటు చేయడం, బాల భవన్ ను ఏర్పాటు చేయడం, క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయడం వంటి సమస్యలను, అయిజ మున్సిపాలిటీ సర్వసభ్య ప్రత్యేక తీర్మానం చేసి, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, అయిజ పట్టణ ప్రజల తరపున, భారతీయ జనతాపార్టీ వారు విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమానికి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ బీమ్ సేమ్ రావు, మండలాధ్యక్షులు గోపాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రదీప్ స్వామి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బూత్ అధ్యక్షులు తెలుగు నర్సింహులు, ఎం.శేఖర్, కే.రాజశేఖర్, తిమ్మప్ప, తెలుగు కృష్ణ పాల్గొన్నారు.

## వనపర్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో వైద్య సేవలు మెరుగు పరచాలి

### - స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్







**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో వైద్య సేవలు మెరుగు పరచాలనీ వనపర్తి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ కోరారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో కొ%శీ%దరు స్పెషలైజెషన్ సంబంధిత డాక్టర్లు మరియు స్కాని%శీ%గ్ ,డెంటల్ డాక్టర్స్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు తెలంగాణా రాష్ట్ర%శీ% విద్యా, వైద్యం, ఉపాది తో పాటు వ్యవసాయ%శీ% లో ముందుకు సాగాలని తెలిపారు.ఒక వ్యక్తీ అనారోగ్యం తో బాధ పడుతూ లైన్ లో నిలబడి ఓ. పి తీసుకొని మరి డాక్టర్ రూం దగ్గరికి వెళితే చివరకు సంబంధిత డాక్టర్ లేరు అని తెలిస్తే వ్యక్తీ ఎలా ఇబ్బంది పడుతున్నట్లు అర్థం చేసుకోవాలనీ తెలిపారు. జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో వైద్యులకు సరైన వైద్య మిషనరిని అందుబాటులో ఉంచేలా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టాలి. సకాలం లో వ్యాధి గ్రస్తున్ని బట్టి సంబంధిత డిపార్ట్మెంట్ లో వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి. ఉచితాల కన్న ముందు విద్యా, వైద్యాన్ని ఉచితం గా ఉన్నత%శీ%గా మెరుగు పరిచేలా ప్రజలకూ అందించాలనీ కోరారు . అన్ని%శీ%టి కన్న క్షేత్ర స్థాయి పర్యవేక్షణ, అడ్వాన్స్డ్ ఆర్థిక నిధులను ఈ రెండు సంక్షేమాలకు కేటాయించాలని కోరారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం పత్రికలు దోహదపడతాయి

### - క్యాలెండర్‌ని ఆవిష్కరించిన అధికారులు,నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారం కోసం పత్రికలు దోహద పడతాయని తహశీల్దార్ అబ్రహం లింకన్,మండల నాయకులు అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో శనివారం నాడు నవ తెలంగాణ 2025 నూతన క్యాలెండర్ను రిపోర్టర్ పల్లెపాగ విజయ్ తో కలిసి ఆవిష్కరించారు.ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ వార్తలు రాస్తున్న విలేఖరుల సేవలు అభినందనీయమని కొనియాడారు. మండలంలోని ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై న పత్రికలు వార్తలు రాయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్,సాయి రెడ్డి,ఎంపీఓ హుస్సేనప్ప,లైబ్రరియన్ లక్ష్మయ్య, సిపిఎం మండల కార్యదర్శి వెంకటరాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ,ప్రధాన కార్యదర్శి జగదీష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు కురుమూర్తి, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ,నాయకులు ఖాజామైనద్దిన్, అక్కల మహదేవన్ గౌడ్,నాగన్న యాదవ్, కా రెడ్డి రవీందర్ రెడ్డి, తోకల రవి, సింగోటం, కోటకొండ చెన్నయ్య, మణి వర్ధన్, మహేందర్ నాయుడు, సాయిలు యాదవ్,కృష్ణఆయా శాఖల అధికారులు రమేష్ రెడ్డి,ఖాజా,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఏ.ఎస్.ఐ జనార్ధన్



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఏఎస్ఐ జనార్ధన్ పేర్కొన్నారు.ఆయన ప్రజలకు అవగాహన కల్పిస్తూ,సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,ముఖ్యంగా విద్యార్థులు యువత ఆన్లైన్ గేమ్లు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్లకు స్పందించకూడదని, ఓటీపీలు చెప్పకూడదని,తెలియని లింకులను ఓపెన్ చేయొద్దని,ఆన్లైన్లో డబ్బులు కోల్పోయినట్లయితే టోల్ ఫ్రీ నంబర్1930కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్, పోమాల్ నరేష్,కొల్లగుట్టతండా భాస్కర్ నాయక్,హెడ్ కానిస్టేబుల్ సురేష్, పోలీస్ కానిస్టేబుల్స్, భాస్కర్, చెట్టి నాయక్,ఆంజనేయులు,ఖాజా సిరావుద్దీన్, ప్రజలు, యువకులు, తదితరు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన రాజనగరం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి మునిసిపాలిటీ 12వ వార్డు రాజనగరంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితుల ఇంటికి వెళ్లి కుటుంబాలకు పంపిణీ చేశారు వనపర్తి మున్సిపాలిటీ 12వ వార్డు రాజనగరం కు చెందిన %చీ%. చిన్న మున్నయ్య %ా /ా% చిన్న గాలప్ప 7000/- రూపాయలు %ా%. రాజేశ్వరి %ఐ/ా% వెంకటయ్య 60000/- రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా నాయకుడు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి ఆదేశం మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాజనగరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొత్త గొల్ల శీను, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి నక్కరాజు, మాజీ వార్డు మెంబర్ రేవల్లి రాజు, పెండెం కురుమూర్తి ఆటో, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ సారగుండ్ల ( మాల) మన్యం, దేశెట్టి రాములు , ఫ్రెండ్లీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు కరాటే ( దర్గా) రమేష్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండను మండలంగా ప్రకటించాలి బిఎస్పి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలంలోని అతి పెద్ద గ్రామమైన కోటకొండ ను మండల కేంద్రం ప్రకటించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న మూడు రోజులు కూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ శనివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న మూడో రోజు ధర్నాకు బీఎస్పీ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ధర్నా చేరుకొని పార్టీ నాయకులు అశోక్ శివ అజయ్ ధర్నాలో కూర్చోడం జరిగింది.

## అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వాలి




**వెల్దండ మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వాలని బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బెక్కరి సురేష్ రెడ్డి. శనివారం ఒక ప్రకటనలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి అందజేయాలని. ఏదో కంటి తుడుపుగా. మంజూరు చేసి పూర్తయిందని ప్రకటన చేస్తే సహించేది లేదని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో మరో ఉద్యమం చేపడతామని ఆయన అన్నారు.

## సిఎం ద్వారానే కోటకొండ మండలాన్ని ప్రకటిస్తాం మాజీ డిసిసి అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కోటకొండ ను ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సి.ఎం.రేవంత్ రెడ్డి ద్వారానే త్వరలో ప్రకటిస్తామని డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి అన్నారు.కోట కొండ ను మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మూడు రోజులుగా దీక్షలు చేపట్టిన మాస్ లైన్ దీక్షా శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మండలాన్ని ప్రకటిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కు సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన తహశీల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బి.వెంకటేష్ ను కృష్ణ మాజీ సర్పంచ్ రాధమహదేవ్ సన్మానించారు. శనివారం మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో స్థానిక మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాధమహదేవ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నెలకొన్న ధరణి,భూ సమస్యలు పరిష్కారించి మండల అభివృద్ధికి కృషి చేయాలని తహశీల్దార్ ను కోరారు. ఆనంతరం నూతన తహశీల్దార్ కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాధమహదేవ్, మాజీ ఉపసర్పంచ్ సురేష్, లక్ష్మణ్, నాగేష్ , వాసు,బాలు బొంబాయి, తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వంశీచందర్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కారూర్ గ్రామానికి చెందిన దామోదర్ రెడ్డి ఇటీవల కాలం అకాల మరణం చెందడం వలన శనివారం దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను సిడబ్ల్యుసి ప్రత్యేక అహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి పరామర్శించి,వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలపడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,భూపాల్ రెడ్డి, జహీర్ అక్తర్, కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠ, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు,యువ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభల గోడ పత్రిక విడుదల




**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 25 నుండి జరగనున్న సీపీఎం రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రాములు సీనియర్ నాయకులతో కలిసి శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం రెండు గంటలకు బహిరంగ సభ జరుగుతుందని, ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందించుకుంటామన్నారు.కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, యువజన, విద్యార్థి,మహిళ , ఉత్తిదారుల సమస్యలపై చర్చించి అనేక తీర్మానాలు చేసి, భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. 25 న జరిగే బహిరంగ సభకు అభిమానులు, అభ్యుదయవాదులు, సభ్యులు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు రామ్ రెడ్డి,రాందాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్,ఎన్.కురుమూర్తి నాయకులు చంద్రకాంత్, కడియాలమోహన్ , ప్రశాంత్ పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి.. కోస్గిలో వాహనాలు తనిఖీ చేసిన ఏఎస్ఐ ఆంజనేయులు..



**కోస్గి మేజర్ న్యూస్:** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని కోస్గి ఏఎస్ఐ ఆంజనేయులు అన్నారు.శనివారం కోస్గి పట్టణంలో వాహనాలను తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించి రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయడం నేరమని, చిన్నపిల్లలకు బైకులు, వాహనాలు ఇవ్వరాదని అన్నారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు.

## కొనసాగుతున్న సర్వే



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా కోసం దరఖాస్తు చేసుకున్న, లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్నట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.శనివారం ఆయన చెన్నరెడ్డిపల్లి, దొడ్డిపల్లి గ్రామాలోని రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈకార్యక్రమంలో గ్రామాల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యత పెంచుతుంది. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఉద్యోగులకు పదోన్నతులు బాధ్యతను మరింత పెంచుతాయని జిల్లా ఎస్పి. యోగేష్ గౌతం అన్నారు. నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో కమ్యూనికేషన్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న గోపాల్‌కు ఏఆర్ ఎస్సైగా ప్రమోషన్ పొందారు మహబూబ్నగర్ జిల్లాలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ ప్రమోషన్ పొంది బదిలీ పై నారాయణ పేట జిల్లాకు వచ్చిన ఇసాక్, సురేష్‌లు ఏఆర్ఎస్సైలు లుగా ప్రమోషన్ పొంది నారాయణపేట జిల్లాకు వచ్చారు. శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ వారికి వన్ స్టార్ ర్యాంక్ ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది అని అన్నారు.విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మరింత ఉత్సాహంగా పనిచే స్తూ ప్రజలకు మంచి సేవలు అందించాలని అన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చారకొండ, మేజర్‌న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి జన్మదినం సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ సభ్యుడు ముస్తఫా, యూత్ కాంగ్రెస్ నాయకుడు అంకిళ్ల మల్లికార్జున్ లు శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి జన్మదిన శుభకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** పేదప్రజల శ్రేయస్సే ద్యేయంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు పాలన సాగిందని ఎన్ టిఆర్ అభిమానులు అన్నారు. శనివారం ఎన్ టిఆర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని కల్వరాల గ్రామంలో పార్టీలకు అతీతంగా వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. ప్రధాన కూడలిలో ఎన్ టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# ఆదర్శనీయుడు ఎన్టీఆర్...

### ఎన్టీఆర్ వర్ధంతి సందర్బంగా చిల్డ్రన్స్ ఆసుపత్రిలో పండ్లుపంపిణి...





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలుగోడి ఘనకీర్తిని నలుదిశల చాటిన మహోన్నత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని ఆయన ముఖ్యమంత్రి హయాంలో బడుగు బలహీనులకు కూడు గూడు గుడ్డ ను అందించిన మహోన్నత నాయకుడని అన్నదాత రైతన్నలకు అన్నివిధాల సమూచిత న్యాయం కల్పించి అక్కున చేర్చుకున్నారని ఆయన సేవాలు భా వితరాలకు ఆదర్శం అని టిడిపి రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ అన్నారు శనివారం ఆయన ఆధ్వర్యంలో చౌక్ బజార్, సత్యనారాయణ చౌరస్తా ల్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి ఆయన ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించి చిన్నపిల్లల ఆసుపత్రిలో పండ్లు బ్రేడ్లుపంపిణి చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మహేంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్ భీమన్న యాబన్నచౌదరి వద్ది నారాయణ మీరబాయ్ పెంటప్ప రమేష్ గౌడ్, కృష్ణయ్య రాములు భోజప్ప భీమన్న కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు వర్ధంతి



**అమరచింత, మేజర్ న్యూస్:** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు యొక్క 29వ వర్ధంతిని శనివారం అమరచింత మండల కేంద్రంలో టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. అమరచింత పట్టణంలోని పాత బస్టాండ్లో నెలకొల్పిన ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి మండల నాయకులు మోదీ మనోహర్ రాజు, గోపి యాదవ్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోదీ మనోహర్ రాజు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల సంక్షేమంకై ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేశారని అన్నారు. ఎన్టీఆర్ యొక్క ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు పి. రాము, నాగరాజు, రాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా టిడిపి పార్లమెంటు నియోజకవర్గ హధక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ అధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు హడక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9నేలలకె అదికారంలోకి వచ్చి వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణకు రెండవ స్వాతంత్రం తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ స్వర్గీయ ఎన్టీఆర్ గారు తాలుకలను రద్దుచేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేసిన మహాయుగపురుషుడు అన్న ఎన్టీఆర్ గారు రెండు రూపాయల కిలో బియ్యం 50 రూపాయలకే జనతా వస్త్రాలు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి బడుగు బలహీన వర్గాలను చట్టసభలకు పంపించిన పార్టీ ఒకే ఒక్క తెలుగుదేశం పార్టీ. రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఒక కింగ్ మేకర్ గా కాబోతుంది. తెలుగుదేశం పార్టీని లేకుండా చేస్తాము అన్నవారు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో వారి అడ్రస్సు గల్లంతయిపోయింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా తెలుగుదేశం పార్టీకి ఒక కొత్త ఊపు రావడం జరిగింది. సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాదం జరిగితే కార్యకర్తకు అండగా ఉండాలని, జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరి అదేవిధంగా కార్యకర్తల సంక్షేమ నిధి కన్వీనర్ నారా లోకేష్ బాబు గారు చొరవతో ఐదు లక్షల ఇన్సూరెన్స్ కల్పించడం జరిగింది. ఇటువంటి అవకాశం లేదు కనుక తెలుగుదేశం కార్యకర్తలు వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకొవలెను అని కార్యకర్తలను కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ ,మొగులప్ప, ఈరన్న గౌడ్ ,తిమ్మారెడ్డి, పి రమేష్ ,నారాయణ గౌడ్, వెంకటప్ప, గజానంద్ ,బక్క నారాయణ ,బక్క రాజు ,శ్రీనివాస్, బి నారాయణ ,ఎన్ హనుమంతు ,కే శివ్ రాజ్ ,వీరన్న ,తిప్పన్న ,శ్రీనివాస్ ,మమ్మద్ ,ఆసన్ కే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావు కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ప్రకటించాలి-తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధికొప్పుల రమేష్




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్సీ కాంప్లెక్స్ దగ్గర మెయిన్ రోడ్ లో శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పార్లమెంట్ అధికార ప్రతినిధి కొప్పుల రమేష్ మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆవిర్భావ దాత, నేత తెలుగు చలన చిత్రంలో చరిత్ర సృష్టించిన నటుడు, ఎన్టీఆర్ , ఎన్నో పాత్రలు నటించి తెలుగు జాతికే వన్నెతెచ్చిన నటరత్న, నట ప్రపూర్ణ , పద్మశ్రీ తీసుకున్న వ్యక్తి. ఎన్టీఆర్ గారు రాజకీయ రంగంలో 9 నెలలు చరిత్ర సృష్టించి, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, ముఖ్యంగా రెండు రూపాయలకు కిల బియ్యం ,జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రాజకీయ రంగంలో మహిళలకు రిజర్వేషన్ మండలిక వ్యవస్థ పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేశారు పక్క గృహ నిర్మాణ పథకము బడుగు బలహీన వర్గాలు రాజకీయాలలో రిజర్వేషన్ తెలుగు గంగా పథకము ఇలాంటి ఎన్నో ప్రజా సంక్షేమ సంక్షేమ పథకాలు చేపట్టి ఇటు రాజకీయంలో అటు చలనచిత్ర పరిశ్రమలలో ప్రపంచ రికార్డు చేపట్టి ప్రపంచంలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న వ్యక్తి, కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా రికార్డు బద్దలు చేపట్టిన వ్యక్తి ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్ వచ్చిన తర్వాతనే తెలుగు ప్రజలకు రాజకీయ అవగాహన వచ్చిందని ఇలాంటి మహోన్నత వ్యక్తికి భారతరత్న బిరుదును వెంటనే ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కొప్పుల రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మండల అధ్యక్షులు రాము పట్టణ ఉపాధ్యక్షులు శ్రీరామ్ తాడూరు మండల మాజీ సర్పంచ్ తిరుపతయ్య నందమూరి అభిమానులు యాదగిరి ఎండి హైమద్ కృష్ణయ్య సుధాకర్ ఎండి సుల్తాన్ నాగరాజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవం..




**కోస్గి మేజర్ న్యూస్:**ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవం అని మండల టీడీపీ నాయకులు కుమ్మరి అంజిలయ్య, అచ్యుత రెడ్డి లు అన్నారు. శనివారం కోస్గి మండల కేంద్రంలో టిడిపి అధ్వర్యంలో స్థానిక శివాజిచౌక్ లో ఎన్టీఆర్ 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలలకె అదికారంలోకి వచ్చి పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి,ప్రజలకు పరిపాలన చేరువచేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. ఎన్టీఆర్ తాలుక వ్యవస్థ లను రద్దుచేసి మాండల వ్యవస్థను ఏర్పాటు చేసిన మహానీయుడన్నారు. పేద ప్రజలకు రెండు రూపాయలకె కిలో బియ్యం 50 రూపాయలకే జనతా వస్త్రాలు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి బడుగు బలహీన వర్గాలను చట్టసభలకు పంపించిన ఒకే ఒక్కపార్టీ తెలుగుదేశం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా తెలుగుదేశం పార్టీకి ఒక కొత్త ఊపు రావడం జరిగిందిని, సభ్యత్వం తీసుకున్న పార్టీ కార్యకర్తకు ప్రమాదం జరిగితే అండగా ఉండేందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తల సంక్షేమ నిధి కన్వీనర్ నారా లోకేష్ ల చొరవతో ఐదు లక్షల ఇన్సూరెన్స్ కల్పించిన ఘనత టీడీపీ కి దక్కిందన్నారు. అనంతరం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలేపల్లి వెంకటయ్య,శాసం జనార్ధన్,మోహన్, ఆవుల అమృత రెడ్డి, మన్నే బస్వరాజ్, నర్సింహారెడ్డి, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

# అయిజలో ఘనంగా సీనియర్ ఎన్టీఆర్ 29 వ వర్ధంతి



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజలో సీనియర్ ఎన్టీఆర్ 29 వ వర్ధంతి ఎన్టీఆర్ చౌక్ నందు టీడీపీ నాయకులు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మరియు జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సుదాకర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నిమ్మకూరు లో జన్మించి సైకిల్ పై ఇంటింటికి తిరిగి పాలు అమ్ముతూ చదువు కొనసాగించారు. అటు తరువాత సినిప్రయానం చేశారు. తన సినీ ప్రయాణం లో ఎవరు అధిగమించని రికార్డులను నెలకొల్పారు. ఇప్పటికీ కొన్ని గ్రామాలలో ఆయన వేసిన పౌరాణిక పాత్రలలో నటించిన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు పోటోలను దేవుళ్లుగా మొక్కుతున్నారు. కేవలం తెలుగోడి ఆత్మగౌరవం కించపరిచారనే భాదతో రాజకీయ ప్రవేశం చేసి, తన వాగ్దాటితో తెలుగు ప్రజలనే మంత్రముగ్దులను చేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ కు అప్పటి ప్రజలు బ్రహ్మరథం పట్టి ఏకంగా ముఖ్యమంత్రి పీఠాన్ని కట్టబెట్టారు. 1982 లో నాదెండ్ల భాస్కరావుతో విభేదాలు వచ్చి మళ్ళీ 1983 లొనే తెలుగుదేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రి స్థానాన్ని కైవశం చేసుకోని ప్రత్యర్ధీ పార్టీలనే ఖంగుతినిపించారు. అనతికాలంలోనే రాజకీయ జీవితంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని పథకాలు ప్రవేశపెట్టిన వ్యక్తి. ఒక ఆంగ్ల కవి అన్నట్టుగా సినిమా వాళ్ళను చిన్నచూపు చూడకండి వాళ్ళు చరిత్రగతినే తిరగరాస్తారు అన్నట్టుగా తెలుగు ప్రజల చరిత్ర గతినే మార్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు శ్రీధర్,బిమన్న,నాగన్న, ముద్దుకృష్ణ,మొదలగువారు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే అల్లిపూర్ గ్రామానికి చెందిన మేస్త్రి రాజు (36 )అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం పురుగుల మందు సేవించగా కుటుంబ సభ్యులు గమనించి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యాని కై హైదరాబాద్ లోని ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అక్కడ చికిత్స నిర్వహిస్తుండగా శుక్రవారం రాత్రి మృతి చెందాడని ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు .శవానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు.మృతునికి ముగ్గురు సంతానం, భార్య జానకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జిల్లా ఎంపిడిఓ ల సంఘం ఎన్నిక

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ఎంపీడీవోల కార్యవర్గాన్ని శనివారం ఎంపిక చేయగా జిల్లా అధ్యక్షులుగా ఉట్కూర్ ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా సాయి లక్ష్మి ఎంపీడీవో దామరగిద్ద, శ్రీనివాస్ ఎంపిడివో నర్వ, ప్రధాన కార్యదర్శిగా రమేష్ ఎంపీడీవో మక్తల్, కోశాధికారిగా శ్రీధర్ ఎంపీడీవో కోస్గి లు ఎంపికైనట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభకు ఎన్నిక



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట పట్టణానికి చెందిన బాదం వెంకటేశ్వర్లు, కురుమూర్తి దేవస్థాన పాలకమండలి సభ్యులుగా ఉంటూ వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభకు అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు ఆర్థిక శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ కొత్తకోట యూత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బాదం వెంకటేశ్వర్లును సన్మానము చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేస్త్రి శ్రీను , జెసిబి రాములు జెసిబి రాములు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి ,కానాయిపల్లి గోకరయ్య, దిలీప్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్, శ్రావణ్ కుమార్, రాములు యాదవ్, సాయిరాం యాదవ్, బాలకృష్ణ, బాలకొండ యాదవ్, సుధీర్ రెడ్డి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. సోషల్ మీడియా కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన ఐజ బీఆర్ఎస్ నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు 2, 13, మరియు 20 వ వార్డు కౌన్సిలర్లు మరియు బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ లు, కో- ఆప్షన్ మెంబర్లు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. మేము ఎన్నో సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీకీ సేవలు చేశాము కానీ మాకు సరైన గుర్తింపు ఇవ్వకపోగా మమ్మల్ని దారుణంగా అవనించారు చాలా చోట్ల అని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ నీ మేము మా చిన్నప్పటి నుండి చూస్తున్నాం అని ఎప్పుడు కార్యకర్త స్థాయి నుండి నాయకుడి వరకు ఒకేరకమైన గౌరవం తో పాటు అన్ని రకాలుగా ప్రజలకు సరైన పరిపాలన అందుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించండి

**- హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగించి ప్రాణాలు కాపాడుకుందాం - మద్యం సేవించి వాహనాలు నడపరాదు.**

**- డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు.- జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్**





**మక్తల్ మేజర్ న్యూస్ :** జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు-2025 లో భాగంగా శనివారం ఉదయం మక్తల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో ఆటో, క్యాబ్, బాస్ డ్రైవర్లకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించిన వాల్పోస్టర్ ను ఆర్.డి.ఓ రాంచందర్,డి.టి.ఓ మేఘా గాంధీ, పోలీస్ అధికారులు ట్రాన్స్ పోర్ట్ అధికారులతో కలిసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ... నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారనే ధ్యేయంగా ప్రతి నెల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని అందులో ప్రతి శాఖ నుండి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు గురించి చర్చించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అని రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను హాట్స్పాట్ బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి అక్కడ సైన్ బోర్డ్స్ ఏర్పాటు, రోడ్డు మరమ్మత్తులు, స్పీడ్ బ్రేకర్లు, డంబుల్స్ ట్రిప్స్, మలుపుల దగ్గర కంప చెట్ల తొలగింపు తదితర చర్యలు తీసుకుంటున్నామని అయినా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అంటే దానికి కారణం డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం అని కావున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత నియమాలు పాటించి క్షేమంగా తమ గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. నారాయణపేట జిల్లాలో నేషనల్ హైవేలు 167,150 మొత్తం 81 కిలోమీటర్లు ఉండగా, స్టేట్ హైవే 38 కిలోమీటర్లు ఉన్నాయి, లాస్ట్ ఇయర్ 2024లో రోడ్డు ప్రమాదాల వల్ల మొత్తం 106 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఈసారి అలా జరగకుండా ఈ సంవత్సరము జనవరి 1 నుంచి 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం జాతీయ భద్రత మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రధానంగా వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలు ద్విచక్ర వాహనదారులు తొందరగా వెళ్లడానికి రాష్ డ్రైవింగ్ చేయడం జరుగుతుంది, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలా మటుకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యువత గురవుతున్నారని తెలిపారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కింది ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించరాదని, ఎట్టి పరిస్థితులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని.ముఖ్యంగా వాహనాలకు ఆర్సి, డ్రైవింగ్, లైసెన్స్ ఇన్సూరెన్స్ తగిన పత్రాలు కచ్చితంగా కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు తప్పకుండా రూల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించగలుగుతామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు డ్రైవర్లచేత రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం డి.యం.అండ్ హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో మెడికల్ డిపార్ట్మెంట్ వారు వాహన డ్రైవర్లకు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రాంచందర్, సీఐలు చంద్రశేఖర్, శివశంకర్, రాజేందర్ రెడ్డి, దశ్రు నాయక్,డి.టి.ఓ మేఘా గాంధీ,ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, యస్. యం.నవీద్,కృష్ణం రాజు, వెంకటేశ్వర్లు, కుర్మయ్య, రాముడు, రాజు, రాము, రమేష్, ట్రాన్స్పోర్ట్ అధికారులు ప్రవీణ్, ఆటో, క్యాబ్ డ్రైవర్లు, తది తరులు పాల్గొన్నారు.

# వ్యవసాయేతర భూములను గుర్తిస్తున్నాం : తహశీల్దార్ బి.వెంకటేష్



**కృష్ణ మేజర్ న్యూస్ :** రైతు భరోసా పథకంలో అనర్హులను గుర్తించడానికి రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ప్రారంభించి వ్యవసాయేతర భూములను గుర్తిస్తున్నమని తహశీల్దార్ బి.వెంకటేష్ అన్నారు. అందులో భాగంగా శనివారం మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులోని తహశీల్దార్ ఆధ్వర్యంలో పలు రకాల భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఈనెల 26న సాగుభూములకు రైతు భరోసా పథకం ప్రారంభం నేపథ్యంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పకడ్బందీగా సర్వే చేపట్టి , వ్యవసాయ భూముల్లో ఇండ్ల నిర్మాణాలు ,వెంచర్లు, ఇటుక బట్టీలు ,రైస్ మిల్లులు, ఇతర అవసరాల కోసం వాణిజ్యపరంగా ఉపయోగిస్తున్న భూములను గుర్తించి వివరాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా సర్వే నిర్వహించిన వ్యవసాయేతర భూముల పూర్తి నివేదికను ఉన్నత అధికారులకు అందజేయనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, అసిస్టెంట్ అగ్రికల్చర్ అధికారి అభిలాష్, జూనియర్, రికార్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో సమగ్ర వివరాలను సేకరించాలి

# ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

**- ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియపై తనిఖీ - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా అర్హులైన వారి వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు, కలెక్టర్ సూచించారు. శనివారం కల్వకుర్తి రెవిన్యూ పరిధిలోని ఊరుకొండ, వెల్దండ మండలంలోని ఉరుకొండ, కోట్ర గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలుకు క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేయాలని, డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని సూచించారు. గ్రామాలలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నారు, ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు, సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నాలా కన్వర్షన్, గోదాములు, రైస్ మిల్లులు, డిటిసిపి లేఅవుట్, భూసేకరణ, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించాలని, రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా చేపడుతూ, ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కు వెళ్ళడానికి ముందే ఆయా గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయాలని సూచించారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న బృందాలకు సూచించారు. క్షేత్ర స్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు ఉన్నారు.

## వంద పడకల ఆసుపత్రి స్థల పరిశీలన - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. కల్వకుర్తి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కొరకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించేందుకు కలెక్టర్ కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్, రెవెన్యూ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ సమీపంలో ఉన్న 99వ సర్వే నెంబర్లో గల 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలానికి సంబంధించి విస్తీర్ణం, రోడ్డు అనుసంధానం, భౌగోళిక పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. స్థలాన్ని పునః పరిశీలించి, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అనువైనదిగా ఉంటే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్డీవోకు ఆదేశించారు, కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వంద పడకల ఆసుపత్రిని అత్యాధునిక సదుపాయాలతో నిర్మించనున్నట్లు కలెక్టర్ తెలిపారు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రికి కావలసిన స్థలాన్ని సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు, కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్, రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## డిసిసిబి బ్యాంకులో ఓటిఎస్ అవకాశం




**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిలా సహకార కేంద్ర బ్యాంకు మహబూబ్‌నగర్ శాఖ ద్వారా నారాయణపేట జిల్లాలోని డిసిసిబి నుండి ఓటీఎస్ గొప్ప అవకాశం కల్పించందని నారాయణపేట బ్యాంక్ మేనేజర్ నియాజ్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాంకులోదీర్ఘకాలిక మొండు బకాయిల ఖాతాదారులకు వచ్చేనెల ఫిబ్రవరి 15 వరకు వన్ టైం సెటిల్మెంట్ అవకాశాన్ని కల్పించిందని ఈ పథకంలో లీగల్ నోటీసులు అందుకున్న ఖాతాదారులకు త్వరలో విముక్తి లభించనున్నట్లు కావునఇట్టిఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్రీడలతో మానసికోల్లాసం : ఎస్.పి డి.జానకి







**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఉమ్మడి జిల్లా పోలీస్ జిల్లా జట్లకు వివిధ క్రీడలలో ఎంపికలు నిర్వహించారు. ఎంపికలకు మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ పని ఒత్తిడిని నియంత్రి నియంత్రించడానికి క్రీడలతో మానసికోల్లాసం ఉంటుందని తెలిపారు. ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి తెలంగాణ పోలీస్ ఛాంపించి పోటీలలో నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అడిషనల్ ఎస్పీ రియాజ్ ఉల్ హక్, మహబూబ్ నగర్ అడిషనల్ ఎస్.పీ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## పక్కడబందిగా సర్వే నిర్వహించాలి : వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించడం జరుగుతుందని వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం వీపనగండ్ల లో కలెక్టర్ పర్యటించారు. ముందుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రైతుభరోసా. కొత్త రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇళ్లు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు కోసం చేస్తున్న సర్వే పట్ల కలెక్టర్ మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయేతర భూముల్ని ఏ విధంగా గుర్తిస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలు గుర్తించారు అని కలెక్టర్ తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 21నుంచి 24వ తేది వరకు అర్హుల ఎంపిక కోసం నిర్వహించే గ్రామసభల ఏర్పాటు గూర్చి గ్రామాల వారీగా ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో జరుగుతున్న సర్వేను అయన స్వయంగా పరిశీలించారు. సర్వే ఆధారంగా పథకాలు అమలు చేయడం ద్వారా తప్పులు జరిగేందుకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలతో లబ్ది చేకూరుతుందన్నారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేకధికారి లక్ష్మప్ప. వీపనగండ్ల. పానగల్ తహసీల్దార్ లు వరలక్ష్మి. సత్యనారాయణరెడ్డి. ఎఓ డాకేశ్వర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఐజ మండల పరిధిలోని వెంచర్లను పరిశీలించిన: జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని వెంచర్లను జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ మరియు మండల తాసిల్దార్ ఎన్. జ్యోతి, మరియు అగ్రికల్చర్ ఆఫీసర్ జనార్ధన్ పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ,లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఐజా మండలంలోని సర్వే నంబర్లు 913, 930, 518 శివారులోని సాగు చేయని భూములను స్వయంగా పరిశీలించారు. వెంచర్లుగా చేస్తున్న భూములను ప్రభుత్వ రికార్డుల పరంగా ఎటువంటి కేసులు లేని వాటిని వెంచర్లుగా చేయాలని అన్నారు.

## నిజమైన అర్హులను గుర్తించే విధంగా సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### - అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు



**కొత్తకోట మేజర్‌న్యూస్:** రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు పథకాలకు నిజమైన అర్హులను గుర్తించే విధంగా సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించే సర్వేను శనివారం అదనపు కలెక్టర్ కొత్తకోట మండలం పరిధిలోని అప్పరాల గ్రామంలో తనిఖీ చేశారు. అర్హులైన రైతు కుటుంబాలకు మాత్రమే రైతు భరోసా ఇచ్చేందుకు జి.పి.ఎస్, జియో ట్యగింగ్ యాప్ ల ద్వారా వ్యవసాయ యోగ్యం లేని భూములు అనగా లే అవుట్ ప్లాట్లు, ఇరిగేషన్, రోడ్డు కొరకు సేకరించిన భూములు, ఇప్పటికీ ఇళ్ళు నిర్మించుకున్న స్థలాలు, పారిశ్రామిక స్థలాలను గుర్తించి రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యే విధంగా ఇప్పటికే రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సుపర్ చెక్ చేసి ఎవరైనా అనర్హులు ఉంటే గుర్తించి జాబితా నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల జారికై ఇప్పటికే సిద్ధం చేసిన జాబితాను మరోమారు ఇంటికి వెళ్లి వాస్తవికతను పరిశీలించాలని ఆదేశించారు. సర్వే మొత్తం జనవరి 20 లోపు పూర్తి చేయాలని, సర్వే ఆధారంగా రూపొందించిన జాబితాను జనవరి 21 నుంచి 24 వరకు జరిగే గ్రామ సభల్లో పెట్టి తీర్మానం చేసి లబ్ధిదారుల తుది జాబితా సిద్ధం చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. తహసిల్దార్, ఎంపీడీఓ, ఇతర అధికారులు అదనపు కలెక్టర్ వెంట అన్నారు.

## 5లక్షల రైతుభీమాచెక్కు పంపిణిచేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండలం బున్యాధిపూర్ గ్రామానికి చెందిన శ్యామ్ సుందర్ వాళ్ళ తల్లి సువర్త చనిపోవడం జరిగింది. అందుకుగాను వాళ్ళ కొడుకు కు తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకం కింద 5లక్షల రూపాయల చెక్కును ఈరోజు ఎంఎల్ఏ మెఘా రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,బీరం రాజశేఖర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్లు వెంకటేష్ సాగర్,శ్రీహరి రాజు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,యుగంధర్ రెడ్డి,రాజా గౌడ్, శ్యాంసుందర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757